


ఫిబ్రవరి 27

సాయంత్రం

సుబ్బారావు స్కూటర్‌మీద హడావుడిగా తిరుగుతున్నాడు.

అరగంటకల్లా ఓసారి ఇంటికి వస్తున్నాడు. వాలు కుర్చీలో కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. ఉండుండి ఉలిక్కిపడి లేచి స్కూటర్ ఎక్కి తుర్రున ఉడాయిస్తున్నాడు. సుబ్బలక్ష్మికి ఏమీ పాలుపోవటంలేదు.

ఏదేనా అడిగితే కస్సుమంటున్నాడు.

కాలుకాలిన పిల్లిలా, కల్లు తాగిన కోతిలా ఉంది అతని ప్రవర్తన.

"ఇంట్లో కూర్చుని వండివార్చడంతప్ప నీకేం తెలుసు. పల్లెటూరిమొద్దువి. ఇంకో ఇరవైనాలుగ్గంటల్లో కొంపలంటుకుపోతాయి. ప్రజలంతా గగ్గోలుపెట్టి హాహాకారాలు చేస్తారు. బాధతో మూల్గుతారు, తెలుసా" అని ఎగిరి పడ్డాడు ఇందాక.

తను పెద్ద డిగ్రీలు తీసుకోకపోయినా, తెలుగు చదవగలదు. పత్రికలు చదవగలదు. తను పేపరు చదువుతోంది. అలాంటి ప్రళయం గురించి ఏ పత్రికా వ్రాయలేదు.

నిజంగా అలాంటిదే వస్తోంటే పత్రికల వాళ్ళు ఊరుకుంటారా?

సర్క్యులేషన్‌కోసం పాకులాడే పత్రికలు దాన్ని చిలవలు పలవలుచేసి, గోరంతని కొండంతచేసి కథలు కథలుగా, జనం భయపడేటట్టుగా వ్రాయవూ? తప్పక వ్రాస్తాయి. మరి అలాంటి వార్తలేం పేపర్లో లేవే!

ఇరవైనాలుగ్గంటల్లో ఏం ముంచుకొస్తోంది.

అష్టగ్రహ కూటమా?

స్కైలాబ్ పతనమా?

మరేమిటి?

అదే ప్రశ్నని సుబ్బారావుని అడిగింది.

"ఓ పల్లెటూరి మొద్దూ రేపు వీటికన్నా ఘోరం జరుగుతుంది. అష్టగ్రహకూటమి, స్కైలాబ్ పతనం పేపర్లు చేసిన ప్రచారం తప్ప వాటి మూలంగా ఏ నష్టం జరగలేదు. అయితే రేపు ఢిల్లీలో పార్లమెంటు నుంచి ప్రజలమీద బాంబుల వర్షం కురుస్తుంది. మారణాస్త్రాలు. మనందరిని చంపవు, కాని పీల్చి పిప్పి చేస్తాయి. అందుకే నా బాధ"

సుబ్బలక్ష్మికి మళ్ళీ అర్థంకాలేదు.

పార్లమెంటులోంచి బాంబులా?

అదీ ప్రజలమీద. ఇంపాజిబుల్.

అక్కడ ఉండేది మంత్రులు. ప్రజాప్రతినిధులు.


వాళ్ళు ప్రజలమీద శతఘ్నులు కురిపిస్తారా?

సుబ్బారావుకి పిచ్చెక్కలేదుకదా! అనుకుంది.

సుబ్బారావు మళ్ళా షాక్‌తిన్నట్టు లేచాడు.

పరుగున బెడ్‌రూంలోకి వెళ్ళి, హాంగర్‌కి తగిలించిన షర్టు వేసుకున్నాడు లుంగీ విప్పి హాంగర్‌మీద విసిరేసి, లాగూ తొడుక్కు

**మధ్యతరగతివాడి నడుంకి తగిలి నడ్డి విరగ్గొడతాయి. పేదవాడి రక్తంలో దూరి పీల్చి పిప్పిచేస్తాయి. అవి న్యూట్రాన్ బాంబులకన్నా ప్రమాద భరితమైనవి. ఆ టాక్స్, ఈ టాక్స్... టాక్స్‌లన్నీ ఇవి గొప్పవాణ్ణి మధ్యతరగతివాడిగా, మధ్యతరగతివాణ్ణి పేదవాడిగా మారుస్తాయి.**


UTTAM......

హడావుడిగా చెప్పుల్లో కాలేసి పరుగెత్త బోయాడు.

అది చూసిన సుబ్బలక్ష్మి "ఆ లాగూ చిరిగింది. అయ్యో ఒక కాలి చెప్పులు మరో కాలికి వేసుకున్నారే" అని అనబోయింది.

కాని అతని వాలకం, వ్యవహారంచూసి ఆగిపోయింది.

అలాగే పరుగున స్కూటరెక్కి వెళ్ళి పోయాడు.

ఓ అరగంట తర్వాత నాలుగు పాకెట్లతో తిరిగివచ్చాడు.

'ఇతనికి మతిపోలేదుకదా' అనుకుంది సుబ్బలక్ష్మి.

నాలుగు రోజుల్నుంచి అతను ఏవేవో కొంటున్నాడు.

టి. వి.

గాడ్రెజ్ బీరువా.

బట్టలు.

స్కూటర్ టైర్లు.

కొన్నాడు.

మళ్ళీ ఏం కొన్నాడా? అని చూసింది.

సిగరెట్టు పెట్టెలు.

మైగాడ్ ఎన్నో.

"ఏమండీ అవన్నీ కాలిస్తే కాన్సర్ వస్తుందండీ' భయంగా అంది.

"నోర్మూసుకో అవన్నీ ఒక్క రోజులో కాలుస్తానా? నాకేమన్నా బుద్ధి లేదనుకున్నావా, అలా కాలిస్తే ఊపిరి తిత్తులు చిల్లులు పడి పోవూ" అని కసిరాడు.

ప్రతి ఆర్థిక మంత్రి దృష్టి సిగరెట్లమీదే. ప్రతిసారి పన్ను పెంచుతారు. వాళ్ళు సిగరెట్లు తాగరా? పేపర్ చదివాడు.

"టూత్ పేస్‌తో పళ్ళుతోముకోని ఆర్థిక మంత్రి" అన్న హెడ్డింగ్ చూసి ఆశ్చర్యంతో దాన్ని చదివాడు

ఆర్థిక మంత్రి టూత్ పేస్ట్ వాడరని, శ్రేష్ఠమైన ఆయుర్వేద పళ్ళపొడిని ఉపయోగిస్తారని అందులో వ్రాసుంది. ఆయన పొదర్పు ఉపయోగించగ పక్కపొడి నమలర్ల.

అతను మళ్ళీ బయటికి పరుగెత్తాడు.

ఈసారి పెద డబ్బాకు టూత్ పేస్ట్ ట్యూబ్‌లు కొనుక్కొచ్చాడు.

వాటితోపాటు షేవింగ్ క్రీమ్‌లు, పౌడర్ డబ్బాలు కొన్నాడు. పెద్ద పార్శిల్ నిండా పళ్ళపొడి పొట్లాలు పట్టుకొచ్చాడు.

అతనికి చమటలు పోస్తున్నాయి.

"ఏమండీ. ఇంతకీ ఒక్కమాట చెప్పండి. రేపేం ప్రళయం వస్తోంది. తెలుగు పేపరు వ్రాయలేదు. ఇంగ్లీషు పేపర్లో ఏమన్నా ఉందా?" అమాయకంగా అడిగిన సుబ్బలక్ష్మిని చూసి నిట్టూర్చాడు.

ఆమె అజ్ఞానానికి జాలి వేసింది.

ఆమెను దగ్గరకి తీసుకుని "పిచ్చిమొద్దు రేపువచ్చే ప్రళయం సైక్లోన్‌లాంటిదికాదు. బడ్జెట్" అన్నాడు.

"అది ప్రతి ఏడూ వస్తుందిగా"

"అవును ప్రతి ఏడూ ఫిబ్రవరి 28 వ తారీఖు సాయంత్రం వస్తుంది"

"మరి ప్రతిసారీ వచ్చేదానికి ఈ హడావిడి ఎందుకు. రోజూ చచ్చేవాడి గురించి ఎవరేనా ఏడుస్తారా? రోజూ పడే బాంబుల గురించి ఎవరేనా భయపడ్తారా? ప్రతి ఏడూ వచ్చే బడ్జెట్‌కి, రోజూ పెరిగే ధరలకి ఎవరేనా బాధపడ్తారా? అలవాటు పడిపోరూ? మీ పిచ్చిగాని. ఈ ఉరుకులు పరుగులు ఏమిటి. ఇప్పటికే నాలుగు రోజుల్లో పదివేలు అప్పు చేసారు" అందామె వేదాంతిలా.

డమిట్ సుబ్బలక్ష్మి.

ఆఫ్టరాల్ సుబ్బలక్ష్మి.

పదో తరగతి రెండుసార్లు ఫెయిలయి, అమ్మ నాన్నల మాట విని తనని పెళ్ళి చేసుకుంది. ఆరేళ్ళపాటు బుద్ధిగా కాపురం చేసి ఇద్దరు పిల్లలకి తల్లైంది.

అలాంటిది తనకి శ్రీరంగనీతులు చెప్తుందా?

తనకన్నా ఎదిగిపోయిందా?

సుబ్బారావు ఆ మాటలు పట్టించుకోలేదు.

రేపు సాయంత్రం రాబోయే ప్రళయమే గుర్తొస్తోంది.

అస్త్రాలు.



### లక్షణం

సుబ్బారాయుడు, శ్రీమతి సుబ్బారాయుడు ఎప్పుడూ వాదులాడుకుంటు వుంటారు.

"మగాడు ఏంచెప్పినా వెంటనే కాదనడం ఆడదాని లక్షణం." అన్నాడు ఓసారి వాదనతో విసిగిపోయి సుబ్బారాయుడు.

"ఏంకాదు ...." ఠక్కున అంది శ్రీమతి సుబ్బారాయుడు.

—కిషన (హైద్రాబాద్)



నూతన యవ్వనం పొందండి.

జీవితసుఖములేనివారు.నరముల బలహీనతధాతు బలహీనతలనుతొలగించుకొనిసర్వవిధముల శక్తిని. వృద్ధిచేసికొనియవ్వనసంతోషములతోఆనందమనుభవించవచ్చును.ఇతరచికిత్సలవలనప్రయోజనముపొందకవిసుగుచెందినవారుసర్వవిధములసంపూర్ణసుఖముపొందుచున్నారు.దీర్ఘరోగములకుచర్మవ్యాధులకుసెక్సబలహీనతలకుజయప్రదంగాచికిత్సచేయుటలోప్రసిద్ధి. పొందినసెక్స్‌స్పెషలిస్ట్.

కవిరాజ్ డా॥ డి. హనుమంతరావు, L.I.M.S

మహంకాళీవీధి. సికింద్రాబాదు.

సంప్రదించువేళలు: ఉదయం 8 నుండి 12 వరకుమరియుపగలు 3 నుండి. రాత్రి 7 వరకుఆదివారంఉదయం 8 నుండి 12 వరకు.

సలహాఫీజు: రూ.10 లు. మందులచార్జీలుప్రత్యేకం.

ప్రతినెల 4.5 తేదీల్లో విశాఖపట్టణం హోటల్ ఊటీ డాబాగార్డెన్స్‌లో క్యాంపు కలదు.



## బిస్కెట్

బేబి పడుకుంది. వాళ్ళమ్మ ప్రక్క గదిలో పుస్తకం చదువుకుంటోంది.

"అమ్మా .... నాకో బిస్కెట్ ఇవ్వవూ..." అడిగింది బేబీ.

"నిద్రపో.... పడుకున్నాక ఏంతిన కూడదు" అంది వాళ్ళమ్మ.

"ఒక్కటే.... అమ్మా ...."

"ఇంకోసారి అడిగితే లేచొచ్చి చెవులు మెలేస్తాను" అంది వాళ్ళమ్మ కోపంగా.

"అమ్మా.... చెవులు మెలేయడానికి వచ్చేటప్పుడు ఓ బిస్కెట్ తెచ్చి పెడ్తావూ...." కాసేపాగి అంది బేబీ.

—కృష్ణ (హైద్రాబాద్)

అణ్వస్త్రాలు.

ప్రత్యక్ష అస్త్రాలు, పరోక్ష అస్త్రాలు.

అవి: గొప్పవాళ్ళ నెత్తిన టంగన మొడతాయి.

మధ్యతరగతి వాడి నడుంకి తగిలి నడి విరగ్గొడతాయి.

పేదవాడి రక్తం లో దూరి పీల్చి పిప్పి చేస్తాయి.

అవి న్యూట్రాన్ బాంబులకన్నా ప్రమాద భరితమైనవి.

సేల్స్ టాక్స్, ఎక్సైజ్ డ్యూటీ, ఇన్‌కం టాక్స్...ఆటాక్స్, ఈటాక్స్....ఇవి గొప్ప వాణ్ణి మధ్యతరగతి వాడిగా, మధ్యతరగతి వాణ్ణి పేదవాడిగా, పేదవాణ్ణి మరీ పేదవాడిగా మారుస్తాయి.

లాభసాటిగా నడుస్తున్న సంస్థల్ని నష్టాల్లోకి తోసేసాయి.

అర్జునుడు, కర్ణుడు—వీళ్ళు ఎంతో తపస్సు చేసి అస్త్రాస్త్రాల్ని సంపాదించుకున్నారు. కాని ఆర్థిక మంత్రికి అప్పనంగా వచ్చాయి ఈ అస్త్రాలు.

అందుకే ఎడా పెడా వాడతాడు.

ఇవివాలు: పన్నుమీద పన్ను.

మర్యాదగా ఉండడంకోసం 'Sir Tax', 'Sir Charge' అంటూ ప్రవేశ పెట్టారు.

అవి కాలక్రమేణా 'Sur Tax', 'Surcharge' గా మారాయి ఇక నాలుగు రోజులు పోతే "సారీ టాక్స్, సారీచార్జ్" అంటూ పన్ను మీదపన్ను మీదపన్ను వేస్తారు.

రాత్రి పదైంది.

కొన్న వస్తువుల్ని మరోసారి చూసుకున్నాడు.

కలతగా పడుకున్నాడు.

"దగ్గరకు రండీ" అంది సుబ్బలక్ష్మి గోముగా.

"నాకిప్పుడు బుర్రతిరిగి పోతోంది. పొద్దుట్నుంచీ తిరిగి తిరిగి అలిసిపోయాను. రేపు చూసుకుందాం. పడుకో." అన్నాడు.

బడ్జెట్ ముందు వస్తువుల్ని కొనడం ఎకనామిక్ ఇంటెలిజెన్స్! తను దీని, ఎంతవరకు ఉపయోగించాడు. అతని మెదడు ఆలోచనలతో మొద్దు బారిపోయింది.

ఒక్కసారి 'ఛ' అని ఉలిక్కిపడిలేచాడు. తను రెండింటిని మరచిపోయాడు.

అవి:

అగ్గిపుల్ల, సబ్బుబిళ్ళ

*     *

"అగిపుల్ల సబ్బుబిళ్ళ
కావేవీ పన్నుకనర్హం"


మీకు బేబి/బాబు కావాలా





ఆపరేషన్ ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులైరి. ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యత్వదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయంవీధి తెనాలి—2. | 2వ లైను కేదారేశ్వర పేట విజయవాడ—3





సంపాదనకు-ఆర్థిక పుష్టికి
200 సంపాదనా మార్గాలు
అంబిడిపూడి పుస్తకాలు
స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వెల 10/-రూ
తక్కువ పెట్టుబడితో-భారీ పెట్టుబడితే కుటీర పరిశ్రమలు, పళ్ళపొడి, సబ్బులు, ఇంకులు, కొవ్వువత్తులు లాంటివి తయారు చేయడం, ముడి సరుకు దొరికే చోట్లు ఇతర వివరాలు!...
గృహవైద్యం వెల 10/-రూ
1001 జబ్బులు-వాడే మందులు కషాయాలు, సచిత్ర వివరణ. ఇంగ్లీషు మందులు, మాత్రలు, మేగ్నెట్ చికిత్స, బ్యాటరీ చికిత్స, అత్యవసరాల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలు-డాక్టరు అందుబాటులో లేనివారు, కుటుంబీకులు విధిగా వుంచుకోవలసిన పుస్తకం 20/-రూ ముందుగా పంపాలి వి.పి.పి. పద్ధతి లేదు
జలజ ప్రచురణలు-విజయవాడ-3

అనుకున్నాడు ఆర్థికమంత్రి షిండే.

రాత్రి రెండయింది.

ఆయన ఇంకా బడ్జెట్ ఉపన్యాసంలో మార్పులు. చేర్పులు చేస్తున్నాడు. అంకెల గారడీని చూస్తున్నాడు.

ఆ అంకెలతో ఆయన మెదడు గజిబిజిగా అయిపోయింది.

ఫిబ్రవరి 28. ప్రతి ఆర్థిక మంత్రి జీవితంలో ఓ దుర్దినం.

ఆ రోజు అతన్ని తిటనివాడు ఉండడు.

రిక్షాతొక్కే తాతారావు దగ్గర్నుంచి టాటా. బిర్లాలవరకు అందరూ తిడతారు.

పార్లమెంట్ సభ్యులు. ఛేంబర్స్ ఆఫ్ కామర్స్. పారిశ్రామికవేత్తలు. ట్రేడ్ యూనియన్లు. ఆర్థిక శాస్త్రవేత్తలు. లాయర్లు- ఒక్కరేమిటి అందరూ పబిగ్గా పత్రికల వాళ్ళనిపిలిచి మరీతిడతారు వాళ్ళు వాటిని వ్రాస్తారు.

ఇక ఉద్యోగులు. గృహిణులు. కార్మికులు. రైతులు....వీళ్ళు తమలోతాము సమావేశమై తిడతారు

ఎంత పాప్యులర్ మనిషినేనా ఒక్కసారి అన్‌పాప్యులర్ చెయ్యాలి అంటే తేలికైన పద్ధతి అతన్ని ఆర్థికమంత్రి చెయ్యడమే.

"వందరూపాయలిచ్చి, నెల రోజులపాటు వందమందిని పోషించు" అంటే ఎలా ఉంటుందో అలా ఉంది ఆయన పరిస్థితి.

స్వతంత్రంవచ్చేసరికి మన జనాభా ముప్పై నాలుగు కోట్లు. ఇప్పుడు అరవై ఎనిమిది దాటింది. 2000 సంవత్సరం నాటికి దాదాపు నూటనలభై కోట్లు అవుతుంది.



ఓలర

ఓ దొంగ నోట ముద్రణ దారుడు పొరపాటున పదిహేను రూపాయలనోటు ముద్రించాడు.

ఆ తరువాత ఓ ఆసామీ వీటిని మార్చడం కోసం పలెటూళ్ళో బట్టల కొట్టుకెళ్ళాడు.

"నాకు అర్జెంటుగా పదిహేను రూపాయల నోట్లకు చిల్లరకావాలి. కావాలంటే కమీషన్ తీసుకోండి...." అన్నాడు.

షావుకారు ఆ నోట్లనింటికీ చిల్లరిచ్చాడు.

తీరా బయటకొచ్చి చూసుకుంటే అవన్నీ ఏడు రూపాయల నోటు

—కె. గోపాలకృష్ణ గుప్తా (ఆత్మకూరు)

తమ రాష్ట్రంలో, అంతకు మించి తమ నియోజకవర్గాల్లో పరిశ్రమలు, ప్రాజెక్టులుకావాలంటారు మంత్రులు. ఇచ్చిన వాటిని పూర్తి చెయ్యకుండానే కొత్తవి కావాలంటారు.

ప్రభుత్వం చేతిలో నడుస్తున్న అన్ని సంస్థలు నష్టాలతో మూలుగుతున్నాయి. సంస్థని నెలకొల్పడానికే కాదు వాటిని నడపడానికికూడా ఆర్థిక సహాయం చెయ్యాలి

వీటన్నింటికి డబ్బు ఎక్కణ్ణుంచి తేవాలి?

* * *

ఫిబ్రవరి 28

సాయంత్రం.

సుబ్బారావు టెన్షన్ భరించలేకపోతున్నాడు.

తను ఈ నాలుగు రోజుల్లో పదివేలు ఖర్చు పెట్టాడు.

బడ్జెట్ తర్వాత ధరలు పెరుగుతాయని ముందె జాగ్రత్త పడ్డాడు.

తన 'ఎకనామిక్ ఇంటలిజన్స్' మూలంగా ఎంతలాభం పొందగలిగాడో తెలుసుకోవాలన్న ఆతృత అతన్ని ధొలిచేస్తోంది

అది తెలిస్తే తను సుబ్బలక్ష్మి దగర



గోల్డన్ జర్దా
స్వచ్ఛమైన, మంచి సువాసన గల పొగాకుతో ఆరోగ్యప్రదంగా మిశ్రమంచేసి తయారుచేయబడినది.
నిర్మాత: శ్రీ బాలాజీ ప్రొడక్ట్స్
జనరల్ బజార్ సికింద్రాబాద్-3 ఫోను ఆఫీసు: 76409: ఫాక్టరీ: 74975



## అందం

"సార్ ! ఓ అందమైన యువతి మీ కోసం వచ్చింది...." చెప్పాడు కొత్తగా ఉద్యోగంలో చేరిన బంట్రోతు.

ఆ యువతి ఆఫీసర్‌తో మాట్లాడి వెళ్ళిపోయింది. బంట్రోతుని పిలిచాడు ఆఫీసర్.

"అందం ఎలా వుంటుందో తెలీదా ?" అడిగాడు.

"తెలుసండి, ఒకవేళ ఆ వచ్చినావిడ మీ భార్య అయితే.... అందుకనే అలా చెప్పాను" అన్నాడు బంట్రోతు

"ఆవిడ నా భార్యలే...." నిట్టూర్చాడు ఆఫీసర్.

—కిషన (హైద్రాబాద్)

గర్వంగా ఛాతీ విరుచుకోవచ్చు. 'పోజ్' కొట్టచ్చు.

"బడ్జెట్ స్పెషల్ బులిటిన్" కోసం ఆతృతగా రేడియో ముందు కూర్చున్నాడు.

ఎనౌన్సర్ గొంతు వినిపించింది.

సుబ్బారావు రేడియోకి అతుక్కుపోయాడు.

"ఆర్థిక మంత్రి బడ్జెట్ ఉపన్యాసం ఇంకా కొనసాగుతోంది. అది అయిపోయాక బడ్జెట్ వార్తలు ప్రసారం చేస్తాం. అంతవరకు సంగీతం"

ఛీ ! అనుకున్నాడు అది విన్న సుబ్బారావు.

అతను ఆశ్చర్యపోయాడు.

అంత సుదీర్ఘమైన ప్రసంగం....

అంటే అన్ని పన్నులు.

ఈసారి తప్పకుండా అన్ని వస్తువుల మీద "ఎను మీద పన్ను". మీదపన్ను సర్‌టాక్స్ మీద సార్ టాక్స్ వేసే ఉంటాడు. తప్పదు.

అరగంట గడిచింది.

మళ్ళి వార్తలు.

"బడ్జెట్ విశేషాలు...." సుబ్బారావు టెన్షన్ పెరిగిపోయింది.

"ప్రజలకి ఈసారి సంతోషకరమైన వార్త".

ఈసారి అన్ని వస్తువులమీద పన్నులు తగ్గించారు.

టి. వి. మీద పన్ను పదిహేను శాతం తగ్గింది.

సిగరెట్, టూత్‌పేస్టుల మీద పన్ను పది శాతం తగ్గింది.

స్టీల్ ఫర్నిచర్‌మీద పన్ను ఇరవై శాతం తగ్గింది.

"ఇంకా ......"

సుబ్బారావు కాలికింద నేల జరిగిపోయినట్లైంది.

డామిట్ షిండే. వీడేం ఆర్థిక మంత్రి. పన్నులు తగ్గించి తన ఎకనామిక్ ఇంటెలిజెన్స్‌కు దెబ్బ కొట్టాడు.

వణుకుతూ గబగబ లెక్క వేసాడు.

ఈ నాలుగు రోజులూ ఎగబడి కొనడం మూలంగా వెయ్యి రూపాయలు నష్టం.

సుబ్బలక్ష్మికి ఇది తెలిస్తే నవ్వుతుంది.

ఆమెకి తన ముఖం ఎలా చూపిస్తాడు ?

సుబ్బారావు కృంగి పోతున్నాడు.

పరుగున వచ్చింది సుబ్బలక్ష్మి.

"ఆశ్చర్యం. చూసారా పన్నులు తగ్గాయట. విడూరంగా లేదూ. అందరూ ఎగిరి గంతేస్తున్నారు" అంది సుబ్బలక్ష్మి

సుబ్బారావు ముఖాన నెతురు చుక్క లేదు.

అది చూసిన సుబ్బలక్ష్మి ఆశ్చర్యపోయింది.

"ఏమిటి అలా అయిపోయారు" అంది.

అతను కొయ్యబారి పోయాడు.

వణికి పోతున్నాడు.

"ఏమండీ ఏం జరిగింది. ఎందుకలా వణికి పోతున్నారు"

పక్కనే పడుకుని ముచ్చెమటలతో వణికి పోతున్న సుబ్బారావుని లేపింది సుబ్బలక్ష్మి.

అతను టక్కున లేచాడు. "ఇదా కల" అన్నాడు. అతని వాలకం చూసి ఫక్కున నవ్వింది సుబ్బలక్ష్మి.

"నోర్మూసుకుని పడుకో" అన్నాడు. కోపంగా బుంగ మూతి పెట్టాడు. మళ్ళీ నవ్వి ఆ మూతి మీద ముద్దెట్టి ముసుగులో దూరింది సుబ్బలక్ష్మి.

సుబ్బారావు లైట్ వేసాడు.

కొన్న వస్తువుల్ని చూశాడు.

అమ్మయ్య అన్నీ ఉన్నాయి.

అంటే బడ్జెట్ వార్తలు మటుకే కల.

"పన్నులు పెరుగుతాయి తప్పక పెరుగుతాయి" అనుకున్నాడు సుబ్బారావు.

* * *

అసలైన ఫిబ్రవరి 28

సాయంత్రం

సుబ్బారావు కలవరంగా రేడియో ముందు కూర్చున్నాడు.

రాత్రి వచ్చిన కల నిజమవుతుందేమోనని కలవరపడుతున్నాడు. బడ్జెట్ వార్తలు మొదలయ్యాయి.

"ఈసారి ఏ కొత్త పన్నులు వెయ్యలేదు. అన్నీ యథాతథంగా ఉన్నాయి......"

వార్తలు చదువుతున్నాడు ఎనౌన్సర్.

సుబ్బారావుకి నవ్వాలో, ఏడవాలో తెలియలేదు.


సాధనా ఔషధాలయ-ఢక్క

యవ్వనంలో ముసలితనపు ఛాయలు మీలో కనబడుతున్నవా ? సాధన వారి కుంతల కుసుమతైలం వాడి మీ వెంట్రుకలు తెలబడకుండ ఊడిపోకుండా కాపాడుకొనండి అన్ని షాపులలోను లభించును.

ఆంధ్రప్రదేశకు డిస్ట్రిబ్యూటర్స్: వెంకటేశ్వర మెడికల్ కార్పొరేషన్

11-52-11, దబ్బంరాజువారివీధి, సామారంగం చౌకు దగ్గర, విజయవాడ.1

బ్రాంచి: బందరురోడ్డు, సూపర్ బజారు దగ్గర.

CIVIL SERVICES PRELIMINARY EXAMINATION 1982
HYDERABAD STUDY CIRCLE
POSTAL-CUM-PERSONAL GUIDANCE PROGRAMME

Commences Soon

If interested, write to the Secretary for application form and Prospectus enclosing a Postal Order for Rs. 5/-

HYDERABAD STUDY CIRCLE
3-6-188/1, HYDERGUDA HYDERABAD-500 029.